
మెయిన్
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 8
సంచిక : 292
పేజీలు : 3
శుక్రవారం-22 మే, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కెనడా క్రికెట్‌లో మరో అలజడి

- అధ్యక్షుడి నివాసంపై కాల్పులు..



**టీ మీడియా, మే 21, ఢిల్లీ బ్యూరో :** పొట్టి ప్రపంచకప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్ ఆరోపణలతో వార్తల్లో నిలిచిన కెనడా క్రికెట్‌లో మరో అలజడి మొదలైంది. అప్పుడు సెలెక్టర్లను బెదిరించిన గ్యాంగ్‌స్టర్లు.. ఈసారి ఏకంగా కొత్తగా ఎన్నికైన బోర్డు అధ్యక్షుడి నివాసంపై కాల్పులకు తెగబడ్డారు. ఇటీవలే కెనడా క్రికెట్ చీఫ్‌గా ఎంపికైన అర్వీందర్ ఖోసా ఇంటిపై కొందరు దుండగులు కాల్పులకు తెగబడ్డారు. టీ20 వరల్డ్‌కప్‌లో మ్యాచ్ ఫిక్సింగ్, అవినీతిపై విచారణ జరుగుతున్న ఈ సమయంలో బోర్డు అధ్యక్షుడిని భయపెట్టాలనే ఉద్దేశంతోనే కాల్పులు జరిగినట్టు సమాచారం. కెనడా క్రికెట్‌లో గ్యాంగ్‌స్టర్ లారెన్స్ బిష్ణోయ్ బృందం బెదిరింపుల పరంపర కొనసాగుతోంది. టీ20 ప్రపంచకప్‌లో ఆటగాళ్ల ఎంపికలో సెలెక్టర్లను భయపెట్టిన బిష్ణోయ్ గ్యాంగ్ ఈసారి బోర్డు అధ్యక్షుడు అర్వీందర్ ఖోసాను బెదిరించింది. బుధవారం తెల్లవారుజామున 4.40 గంటలకు ఖోసా ఇంటిపై కొందరు కాల్పులు జరిపారు. ఈ ఘటనలో ఖోసాకు, అతడి కుటుంబసభ్యులకు ఎలాంటి గాయాలవ్వలేదు. కానీ, తలుపు, కిటికీలు, గోడలపై ఐదు బుల్లెట్ రంధ్రాలు ఏర్పడ్డాయి.

# కనీస వేతనాలు పెంచిన తెలంగాణ ప్రభుత్వం

## జూన్ 1 నుంచి అమల్లోకి..

## రాష్ట్రాన్ని మూడు జోన్లుగా విభజన





**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులకు శుభవార్త. కార్మికుల కనీస వేతనాలను పెంచుతూ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్టు ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. కార్మికుల కనీస వేతనాల పెంపు జూన్ 1వ తేదీ నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. కనీస వేతనాలు పెంచిన శుభ సందర్భంగా ముఖ్యమంత్రి గారు కార్మికులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో ముఖ్యమంత్రి కార్మిక ఉపాది శిక్షణ శాఖ మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి గారు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ కార్మికులకు ఈ శుభవార్తను చెప్పారు. రాష్ట్రంలో కార్మికులను నాలుగు కేటగిరీలుగా విభజించి ఆ ప్రాతిపదికన వేతనాలను పెంచినట్టు తెలిపారు. అన్‌స్కిల్డ్, సెమీ స్కిల్డ్, స్కిల్డ్, హైలీ స్కిల్డ్‌గా 4 విభాగాలుగా విభజించినట్టు చెప్పారు. ఈ విభాగాల కార్మికులకు గతంలో అర్బన్, రూరల్‌గా 2 జోన్లు ఉండేవని, వాటిని ఇప్పుడు 3 జోన్లుగా విభజించామన్నారు. మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, గ్రామీణ ప్రాంతాలను పరిగణలోకి తీసుకుని కనీస వేతనాలను నిర్ణయించామని చెప్పారు. జోన్-1లో అన్‌స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం ?12,750 నుంచి ?16 వేలకు, సెమీ స్కిల్డ్ కార్మికులకు ప్రస్తుత వేతనం 13,152 నుంచి 17 వేలకు, స్కిల్డ్ కార్మికులకు 13,772 నుంచి 18,500 లకు, హైలీ స్కిల్డ్ కార్మికులకు ?14,607 నుంచి ?20 వేలకు పెంచినట్టు ముఖ్యమంత్రిప్రకటించారు. ఈ పెంచిన వేతనాలు వచ్చే జూన్ 1వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలులోకి వస్తాయని పేర్కొన్నారు. కార్మికుల వేతనాల పెంపుపై తెలంగాణ ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. గత ప్రభుత్వ హయాంలో కార్మికుల వేతనాల పెంపు జరగలేదు. తద్వారా రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల మంది కార్మికులు నష్టపోయారు" అని ముఖ్యమంత్రి గారు వ్యాఖ్యానించారు. ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న కార్మికుల వేతన సవరణపై ఉప ముఖ్యమంత్రి శ్రీ మల్లు భట్టి విక్రమార్క గారి నేతృత్వంలో మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు వివేక్ వెంకటస్వామి తో మంత్రివర్గ ఉపసంఘం నియమించిన విషయాన్ని గుర్తుచేశారు. కార్మిక సంఘాలు, నాయకులు, ఆయా సంస్థల యాజమాన్యాలు, ఇతర స్టేక్‌హోల్డర్స్ అందరితో సంప్రదింపులు జరిపి అన్ని అంశాలను పరిగణలోకి తీసుకున్న తర్వాత వేతన సవరణపై నిర్ణయం తీసుకున్నామని చెప్పారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత కార్మికుల సంక్షేమం కోసం మొట్టమొదటిసారి ఈ నిర్ణయం జరిగిందంటూ సంతోషం వ్యక్తం చేశారు. "ద్రవ్యోల్బణం, నిత్యవసర వస్తువుల పెరుగుదల, ఇంటి అద్దె వంటి అనేక అంశాలను పరిగణలోకి తీసుకుని కార్మికుల శ్రేయస్సు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రంలోని 1 కోటి 11 లక్షల కార్మికులకు ప్రయోజనం చేకూరుతుంది. ఇది కార్మికులకు శుభవార్త" అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అనేక దేశాల్లో స్కిల్డ్ లేబర్ కొరత ఉందని, విదేశాలకు వెళ్లాలనుకునే వారికి ప్రభుత్వం అన్ని రకాల ఏర్పాట్లు చేయాలని భావిస్తున్నట్టు తెలిపారు. ఏజెంట్ల చేతుల్లో కార్మికులెవరూ మోసపోవద్దని హెచ్చరించారు. ముఖ్యంగా గల్ఫ్, పశ్చిమాసియా దేశాలకు వెళ్లే వారికి ప్రత్యేకంగా శిక్షణ ఇచ్చి, అక్కడి కంపెనీలతో సంప్రదింపులు జరిపి వారికి ఏం కావాలో అందుకు అనుగుణంగా ఇక్కడి నుంచి కార్మికులను పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం కార్మికులకు అన్ని రకాలుగా రక్షణగా ఉంటుందని, తొందర్లోనే మరిన్ని మంచిప్రతిపాదనలతో ప్రభుత్వం ముందుకొస్తుందని చెప్పారు. గతంలో ప్రమాదవశాత్తు గల్ఫ్ దేశాల్లో ఎవరైనా మరణిస్తే మృతదేహాన్ని కూడా తీసుకొచ్చే పరిస్థితి ఉండేది కాదని, ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత వారి అండగా నిలవడమే కాకుండా ఆ కుటుంబాలకు 5 లక్షల చొప్పున పరిహారం అందిస్తున్నామని ముఖ్యమంత్రి గుర్తుచేశారు.

### కార్మికుల వేతనాల పెంపు ఇలా

బీఆర్ఎస్? ప్రభుత్వ హయాంలో కార్మికుల కనీస వేతనాలు నిర్ణయించకపోవడం వల్ల 1.11 కోట్ల మంది కార్మికులు నష్టపోయారని సీఎం రేవంత్ రెడ్డి విమర్శించారు. కనీస వేతన పెంపుపై ఏర్పాటు చేసిన మంత్రివర్గ ఉపసంఘం అన్ని వర్గాలతో సంప్రదింపులు జరిపి పలు కీలక సిఫార్సులు చేసిందని వివరించారు. కార్మికులు సంతృప్తిగా ఉన్నప్పుడే ఉత్పత్తి బాగుంటుందన్నారు. అన్?స్కిల్, సెమీ స్కిల్, హైస్కిల్ కేటగిరీలుగా విభజించిందన్నారు. కార్మికుల వేతనాలు నిర్ణయించేందుకు గాను జోన్లను 3 జోన్లుగా విభజించామని తెలిపారు. జోన్?-1లో మున్సిపల్ కార్పొరేషన్లు. జోన్?-2 మున్సిపాల్టీలు. జోన్?-3 కింద గ్రామీణ ప్రాంతాలు ఉంటాయని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. జోన్?-1లో అన్?స్కిల్డ్? కార్మికుల వేతనంను రూ.12,750 నుంచి రూ.16వేలకు, సెమీ స్కిల్డ్? కార్మికుల వేతనం రూ. 13,592 నుంచి రూ.17వేలకు, స్కిల్డ్? కార్మికుల వేతనం రూ.రూ.13,772 నుంచి రూ.18,500కి, హై స్కిల్డ్? కార్మికులకు సంబంధించి రూ.14,607 నుంచి రూ.20 వేలకు పెంచామని వెల్లడించారు.

**విదేశీ ఉద్యోగ అవకాశాలు అందిపుచ్చుకోవాలి**

స్కిల్స్ పెంచుకునేందుకు అవసరమైన ప్రోత్సాహకాలను ఇస్తున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. నైపుణ్యాలు పెంచుకుంటేనే విదేశాల్లో రూ.2లక్షల వరకు వేతనం ఉంటుందని వివరించారు. ఉద్యోగం, ఉపాధి అవకాశాలు కల్పించలేని చదువులు వ్యర్థమని ఆయన అభిప్రాయపడ్డారు. జర్మనీ, జపాన్, సింగపూర్‌లలో ఎన్నో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని, రాష్ట్ర యువత స్కిల్స్ పెంచుకొని విదేశీ ఉద్యోగాలను అందిపుచ్చుకోవాలని రేవంత్ రెడ్డి సూచించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల వైట్‌కాలర్ ఉద్యోగాలకే ముప్పు అని బ్లూ కాలర్ ఉద్యోగాలకు ఉండదన్నారు. నైపుణ్యాలు ఉన్న వారు కావాలని విదేశాలు తమను సంప్రదిస్తున్నాయని రేవంత్ రెడ్డి అన్నారు.

## ఎక్సైజ్ శాఖకు భారీగా పెరిగిన ఆదాయం

- ఒక్క ఏడాదిలో అత్యధికంగా

**రూ.44,557 కోట్ల రాబడి**



**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** ఎక్సైజ్‌శాఖ ద్వారా ప్రభుత్వానికి రికార్డు స్థాయిలో రూ.44 వేల 557 కోట్ల ఆదాయం వచ్చింది. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక రాబడి అని అధికారులు తెలిపారు. గతం కంటే ఎక్కువగా మద్యం విక్రయాలు జరగకపోయినా కొత్త మద్యం పాలసీ అమలు, మద్యం దుకాణాల ఫీజులు అక్రమ మద్యం సరఫరా కట్టడి, బెల్ట్ షాపులను నియంత్రించడం వల్లే సాధ్యమైనట్లు చెబుతున్నారు. పెద్దమొత్తంలో లైసెన్స్ ఫీజు రావడంతో ఆదాయంలో భారీగా పెరుగుదల సాధ్యమైనట్లు వివరించారు.

ఎక్సైజ్‌శాఖ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకి రికార్డు స్థాయిలో రాబడి పెరిగింది. గతేడాదితో పోలిస్తే ఈసారి దాదాపు రూ.7 వేల కోట్ల అదనపు ఆదాయం వచ్చిందని అధికారులు వివరించారు. మద్యం విక్రయాల పరిమాణం స్వల్పంగా పెరగడం లైసెన్స్ ఫీజులు, కొత్త దుకాణాల టెండర్లు, బార్ల అనుమతులు వంటివి ఆదాయం పెరుగుదలకు కారణమైనట్లు

మిగతా 3లో..

## జూన్ 2న కొత్త పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధం

### చేయూత పథకానికి ఊతందం



**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** తెలంగాణ ప్రభుత్వం అవ్వ - తాతలకు గుడ్?న్యూస్ చెప్పింది. తెలంగాణ రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని జూన్ 2న చేయూత పథకం కింద కొత్త పింఛన్ల పంపిణీకి రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు ప్రారంభించింది. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పింఛన్ల సమస్యకు పరిష్కారం చూపే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తోంది. జిల్లాల వారీగా అర్హుల జాబితాలను సిద్ధం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అన్ని జిల్లాల కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. దీంతో కొత్త పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న లక్షలాది మందిలో ఆశలు చిగురిస్తున్నాయి.

**మూడు సంవత్సరాలుగా కొత్త పింఛన్లకు ఎదురుచూపులు**

తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం సుమారు 42 లక్షల మంది పింఛనుదారులు ఉన్నారు. అయితే గత మూడు సంవత్సరాలుగా కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం చనిపోయిన పింఛనుదారుల స్థానంలో వారి భార్యలకు మాత్రమే పింఛన్లు అందిస్తున్నారు. కానీ కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారికి అవకాశాలు లేకపోవడంతో అనేక మంది నిరాశ చెందుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల మంది కొత్త పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకుని ఎదురు

మిగతా 3లో..

## 'కార్యకర్తే అధినేత' - స్త్రీ శక్తి థీమ్‌తో మహానాడు

- 19 తీర్మానాలు చేపట్టాలని

**పొలిట్ బ్యూరో నిర్ణయం**



**టి మీడియా, మే 21, అమరావతి బ్యూరో :** తెలుగుదేశం మహానాడును ఈసారి "స్త్రీ శక్తి" థీమ్‌తో నిర్వహించాలని పార్టీ అధినేత చంద్రబాబు నిర్ణయించారు. సంప్రదాయ ఓటు బ్యాంకును కాపాడుకుంటూ, పార్టీ వెన్నుదన్నైన బీసీలకు భరోసా ఇచ్చేలా మహానాడును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యకర్తే అధినేత అనేది ప్రతిబింబించేలా శ్రేణులందిరినీ భాగస్వాములను చేస్తూ, సరికొత్త ఉత్సాహంతో ఈ వేడుకను పండుగలా నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి, తెలుగుదేశం అధినేత చంద్రబాబు అధ్యక్షతన జరిగిన పొలిట్ బ్యూరో సమావేశంలో "మహానాడు-2026" నిర్వహణ ప్రధాన అజెండాగా కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈసారి "స్త్రీ శక్తి" ప్రధాన థీమ్‌గా 2026 మహానాడును నిర్వహించాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. పార్టీ ఆవిర్భావం నాటి నుంచి నేటి వరకు మహిళా సంక్షేమం, సాధికారత కోసం దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా టీడీపీ చేపట్టిన విప్లవాత్మక పథకాలపై ఈ వేదికగా విస్తృతంగా చర్చించనున్నారు.

**"కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" :**

ప్రభుత్వ పథకాల రూపకల్పనలో మహిళల భాగస్వామ్యానికి ఇస్తున్న ప్రాధాన్యతను ప్రజలందరికీ అర్థమయ్యేలా చాటిచెప్పాలని చంద్రబాబు స్పష్టం చేశారు. "కార్యకర్తే పార్టీకి అసలైన అధినేత" అనే బలమైన సందేశం ఈ మహానాడు వేదికగా ప్రతి ఒక్కరికీ చేరాలని దిశానిర్దేశం చేశారు. డిజిటల్, భౌతిక రూపాల కలయికతో హైబ్రిడ్ విధానంలో ఈ ఉత్సవాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. రోజువారీ సమయపాలనకు పెద్దపీట వేస్తూ, రెండు రోజుల పాటు ఉదయం 9 గంటలకే మహానాడు కార్యక్రమాలు ప్రారంభం కానున్నాయి. క్షేత్రస్థాయి శ్రేణులను ఉత్తేజితం చేస్తూ ప్రతి ఒక్కరినీ ఈ వేడుకలో భాగస్వాములను చేయాలని అధినేత ఆదేశించారు. మహానాడు నిర్వహణను కేవలం ఒకే ప్రాంతానికి పరిమితం చేయకుండా గ్రామాల్లోని క్లస్టర్ స్థాయిలోనే నిర్వహించాలని పొలిట్ బ్యూరో ఖరారు చేసింది. అన్ని క్లస్టర్లలో తెలుగువారి ఆరాధ్యదైవం, నందమూరి తారకరామారావు విగ్రహాలకు ఘనంగా నివాళులర్పించి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. మహానాడుకు రెండు రోజుల ముందు నుంచే పండుగ వాతావరణం ప్రతిబింబించేలా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి కార్యకర్త, అభిమాని ఇంటిపై టీడీపీ జెండాను రెపరెపలాడించాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

**మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం**

పార్టీ భవిష్యత్తు కార్యాచరణను నిర్దేశించేలా పొలిట్ బ్యూరో సమావేశంలో మొత్తం 19 తీర్మానాలకు ఆమోదం తెలిపారు. వీటితో పాటు మహానాడులో చర్చకు రానున్న వివిధ అంశాలపై చంద్రబాబు పలు కీలక సూచనలు చేశారు. ప్రసంగించే ప్రతి వక్తా తమకు కేటాయించిన అంశంపై పూర్తి నిష్ణాతుడై ఉండాలని, ఎలాంటి సాగతీత లేకుండా, సమయపాలన పాటిస్తూ విషయాన్ని సూటిగా, స్పష్టంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఆదేశించారు. ఈ మహానాడులో విభిన్న ప్రాంతాల సమస్యలు, రాజకీయ ముఖచిత్రంపై సుదీర్ఘంగా చర్చించనున్నారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి 10, తెలంగాణకు సంబంధించి 4, అండమాన్‌కు చెందిన 1 అంశంతో పాటు ఉమ్మడి అంశాలపై మరో 4 తీర్మానాలను ప్రవేశపెట్టనున్నారు. వీటికి తోడు రెండు రాష్ట్రాల్లోని తాజా రాజకీయ పరిస్థితులు, సవాళ్లపై ప్రత్యేక రాజకీయ తీర్మానం రూపంలో చర్చ జరగనుశీది. పార్టీ ఆవిర్భావం నుంచి జనాభాలో 50 శాతానికి పైగా ఉన్న బీసీలు తెలుగుదేశానికి కొండంత అండగా నిలిచారని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా గుర్తుచేశారు. బీసీల సర్వతోముఖాభివృద్ధికి, ఆర్థిక ఎదుగుదలకు పార్టీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉందనే బలమైన సందేశాన్ని ఈ మహానాడు ద్వారా క్యాడర్‌లోకి పంపనున్నారు. పార్టీకి ఉన్న సాంప్రదాయ ఓటు బ్యాంకును ఎక్కడా చేజారిపోకుండా జాగ్రత్తగా కాపాడుకోవాలని నేతలకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, తీసుకొస్తున్న భారీ పెట్టుబడులు, సాధిస్తున్న ప్రగతిని మహానాడు వేదికగా ప్రజల ముందుకు తీసుకురానున్నారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకుంటూ 'గొడ్డలి పార్టీ' సాగిస్తున్న కుట్రలను, విధ్వంసకర రాజకీయాలను ఈ వేదికగా ఎండగట్టాలని పొలిట్ బ్యూరో నిర్ణయించింది. "నా దేశం-నా బాధ్యత" నినాదంతో చేపట్టాల్సిన పొదుపు చర్యలపై కూడా ఈ మహానాడులో ప్రత్యేకంగా చర్చించనున్నారు.

## మరో 6 రోజుల పాటు వడగాల్పులు

పిడుగురాళ్లలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత



3లో..

# తెలంగాణ-కర్ణాటక సరిహద్దుల్లో ఆపిల్ సాగు

- **జహీరాబాద్‌లో రైతులు విభిన్న విధానాలకు శ్రీకారం**

**టీ మీడియా, మే 21,జహీరాబాద్ :**

తెలంగాణలో ఆపిల్ సాగు చలి ప్రాంతాలకే పరిమితం కాకుండా, ఆధ్వనిక వ్యవసాయ పద్ధతుల ద్వారా వేడి వాతావరణంలోనూ సాధ్యమవుతుందని పరిశోధనలు, ప్రయోగాలు నిరూపిస్తున్నాయి. సరికొత్త రకాలు, డ్రిప్/స్ప్రింక్లర్ పద్ధతులను అవలంబించి రైతులు లాభాలు పొందుతున్నారు. అనువైన రకాలు సాధారణంగా కాశ్మీర్, సిమ్లా ప్రాంతాల్లో పండే రకాలు మన వాతావరణానికి తట్టుకోవడం కష్టం. కానీ వేడిని, ఎక్కువ ఉష్ణోగ్రతలను (40 డిగ్రీల వరకు) తట్టుకునే సరికొత్త ఆపిల్ రకాలను ప్రస్తుతం తెలంగాణ రైతులు పండిస్తున్నారు. తెలంగాణ-కర్ణాటక సరిహద్దు ప్రాంతం జహీరాబాద్? డివిజన్?లో రైతులు విభిన్న సాగు విధానాలకు శ్రీకారం చుడుతున్నారు. బిందు, తుంపర సేద్యంతో వాణిజ్య పంటల సాగులో ఉమ్మడి మెదక్? జిల్లాలో ఆదర్శంగా నిలుస్తున్నారు. అంతేకాదు కాశ్మీర్?తో మొదలుకుని మైసూరు ప్రాంతంలో ప్రముఖంగా కనిపించే చియా సీడ్స్‌ను రెండేళ్లుగా సాగు చేస్తున్నారు.

**మూడేళ్లు కాదు, ఏడాదిలోనే**

హిమాచల్? ప్రదేశ్?, కశ్మీర్?, ఉత్తరప్రదేశ్? వంటి చల్లటి వాతావరణంలో మాత్రమే ఆపిల్? కాస్తుంది. కానీ అలాంటి పంటను జహీరాబాద్? ప్రాంతంలో పూర్తి స్థాయిలో సాగు చేస్తున్నారు. ఈ ఆపిల్? సాగును హైదరాబాద్?కు చెందిన బీహెచ్?ఈఎల్? విశ్రాంత సీనియర్? మేనేజర్? కిషోర్?బాబు, అలాగే సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలం ఈదులపల్లిలోని తన వ్యవసాయ క్షేత్రంలో మొదటిసారి వాణిజ్య స్థాయిలో సాగు చేస్తున్నారు. హెచ్?ఆర్?ఎంఎన్?-99, అన్నా, డోర్సెట్?గోల్డ్? వంటి వేడి వాతావరణంలో జీవించే మొక్కలను దిగుమతి చేసుకుని ఐదు సంవత్సరాల క్రితం నాటుకున్నారు. ఆపిల్? చెట్టు సాధారణంగా మూడు సంవత్సరాల తర్వాత ఫలాలను ఇస్తాయి. కానీ కిషోర్?బాబు చేసే సాగు పద్ధతితో అయితే మొక్కలు నాటిన ఏడాదికే మొక్కల్లో పూత, కాత దశ ప్రారంభమైంది.



**చియాతో గుండెకు ఎంతో ఆరోగ్యం**

నగరంలో ఉండే ప్రజలకు ఎంతో ఇష్టమైనవి చియా సీడ్స్?. ఇవి చెడు కొలెస్ట్రాల్?ను తగ్గించి గుండెను ఆరోగ్యంగా ఉంచడం ఈ సీడ్స్? ప్రత్యేకత. కేవలం శరీర బరువును తగ్గించడం సహా ఆరోగ్యానికి మేలు చేసే పంటకు బహిరంగ విపణిలో ధర పలుకుతోంది. ఈ గింజలు క్వింటాలు రూ.30 నుంచి రూ.35 వేల వరకు అమ్ముడు పోతుంది. మొగుడంపల్లి మండలంలోని ధనసిరి, గోపన్?పల్లి, గౌసాబాద్? గ్రామాల్లో అభ్యుదయ రైతులు గత రెండేళ్లుగా చియా సాగు చేస్తున్నారు. ఎకరం సాగుకు కిలో గింజలు విత్తనంతో పాటు పెంట ఎరువు వేయడంతో 3 నుంచి 4 నెలల్లో చేతికొచ్చే పంట 6 నుంచి 8 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది. ఇలా అయితే ప్రాంతీయంగా మైసూరు వ్యాపారులు క్వింటాలు రూ.15 వేల నుంచి రూ.18 వేలు చెల్లించి కొనుగోలు చేయడంతో ఎకరాకు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతుంది.

**మూడేళ్ల సాగు చేస్తే 20 ఏళ్ల పాటు ఫలసాయం**

తెలంగాణ ఉష్ణోగ్రతలకు కాశ్మీర్, సిమ్లా ఆపిల్ రకాలు సరిపోవు. అధిక ఉష్ణోగ్రతలను తట్టుకునే హెచ్‌ఆర్‌ఎంఎన్-99 , అన్నా, డోర్సెట్ గోల్డెన్ రకాలను ఎంచుకుని 40 డిగ్రీల ఉష్ణోగ్రతల వరకు తట్టుకోగలిగే ఆపిల్?ను తెలంగాణ ప్రాంతంలో పండిస్తున్నారు. ఇప్పటివరకు మన దేశంలో కాశ్మీర్?, హిమాచల్? ప్రదేశ్?, ఉతరాఖండ్? రాష్ట్రాలకే పరిమితమైంది. కానీ ఇప్పుడు మన తెలుగు రాష్ట్రాల్లోనూ పండించడంపై శాస్త్రవేత్తలు, నిపుణులు దృష్టి సారించారు. ఈ ఆపిల్? సాగును రైతులు 3 ఏళ్ల పాటు మొక్కలను జాగ్రత్తగా కాపాడితే ఆ తర్వాత 20 ఏళ్ల పాటు ప్రతి ఏడాది పండ్లను అందిస్తుంది. ఐదేళ్ల క్రితమే తెలంగాణ రాష్ట్రంలో ఆపిల్స్? పండించే దిశగా ప్రయత్నాలు మొదలయ్యాయి. ఆదిలాబాద్? వంటి ప్రాంతాల్లో హైడెన్సీ విధానంలో సాగు మొదలుపెట్టారు.

## జనసేన ఫిర్యాదు..

- **ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కేసు నమోదు**

**టీ మీడియా, మే 21, ఇంద్రపాలెం :**



ప్రొఫెసర్ నాగేశ్వర్‌పై కాకినాడ జిల్లా ఇంద్రపాలెం పీఎస్‌లో కేసు నమోదైంది. ఓ టీవీ ఛానల్ డిబేట్ షోలో పాల్గొన్న నాగేశ్వర్ జనసేన చీఫ్ పవన్ కళ్యాణ్‌తో చంద్రబాబు టెంపరరీ ఫ్రెండ్, జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్ అంటూ అమిత్ షా అన్నాడని కామెంట్ చేశారు.ప్రొఫెసర్ నాగేశ్వర్ ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఇంద్రపాలెం పీఎస్‌లో జనసేన కార్యకర్తలు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు ప్రొఫెసర్ నాగేశ్వర్‌తోపాటు సదరు టీవీ ఛానెల్ పై కేసు నమోదు చేశారు.

**ప్రొఫెసర్ నాగేశ్వర్ ఇంతకీ ఏమన్నారంటే..?**

'వైఎస్ జగన్‌ను అరెస్ట్ చేయాలని తమ వాళ్ల దగ్గర నుంచి ఒత్తిడి వస్తుందని పవన్ కల్యాణ్, నాదెండ్ల మనోహర్ అమిత్ షాతో చెప్పారు. దీనికి అమిత్ షా స్పందిస్తూ.. రాజకీయాల్లో ఇన్‌స్టాంట్ ఫ్రెండ్ ఉంటాడు.. లాంగ్ టర్మ్ ఫ్రెండ్ ఉంటాడు. చంద్రబాబు ఇన్‌స్టాంట్ ఫ్రెండ్.. జగన్ లాంగ్ టర్మ్ ఫ్రెండ్. చంద్రబాబు నాయుడికి ఆయన పట్ల శత్రుత్వం ఉండొచ్చు. కానీ మనకు ఎందుకు ఉండాలి.. మీకు కూడా మంచి చెబుతున్నాను. మీకు ఆ అవసరం ఏంటీ..? లాంగ్ టర్మ్ ఫ్రెండ్ మనకు ఉపయోగపడతాడు.. మనకు 25 మంది ఎంపీలు సహకరిస్తున్నారు కదా.. మీకు కూడాఆ వైఖరి మార్చుకోండి' అని సలహా ఇచ్చారు అని అన్నారు.

# అంజన్న చెంత.. అర్ధరాత్రి అగ్నిప్రమాదం

- **దుకాణాలు ద్విచక్ర వాహనం దగ్ధం**

**టీ మీడియా, మే 21, అచ్చంపేట:**



నల్లమల్ల అభయారంగుల వెలసిన మద్దిమడుగు పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ సమేపంలో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. అర్ధరాత్రి వేళ మంటలు సంభవించడంతో భారీగా ఆస్తి నష్టం వాటిల్లింది. వివరాల్లోకి వెళ్తే.. నాగర్‌కర్నూల్ జిల్లా పదర మండలం మద్దిమడుగులో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి ఆలయం ఉంది. వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు భారీగా ఆలయాన్ని దర్శించుకుంటారు. స్థానికులు ఆలయ పరిసరాల్లో వివిధ దుకాణాలు ఏర్పాటు చేసుకున్నారు.బురువారం అర్ధరాత్రి తర్వాత.. ప్రాంగణం సమీపంలో భారీ అగ్నిప్రమాదం సంభవించింది. ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఒక షాపులో మొదలైన మంటలు క్షణాల వ్యవధిలోనే పక్కనే ఉన్న మరో దుకాణానికి అంటుకున్నాయి. దీంతో ఆయా దుకాణాల్లోని పూజా సామాగ్రి, కొబ్బరికాయలు, నగదు, నిత్యవసర వస్తువులు అగ్నికి ఆహుతయ్యాయి.అర్ధరాత్రి కావడం.. మంటల తీవ్రత అధికంగా ఉండటంతో మంటలు ఆర్పేందుకు స్థానికులు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో ఐదు షాపులు సామాగ్రితో సహా పూర్తిగా కాలిబూడిదయ్యాయి. ప్రమాదంతో తమకు నష్టాలు లక్షల్లో వాటిలిందని బాధితులు కన్నీటి పర్యంతమయ్యారు. ప్రమాదం రాత్రి సమయంలో చోటు చేసుకోవడంతో స్థానికుల ఆహాకారాలతో ఆ ప్రాంగణమంతా బీతావాహంగా మారింది.

**ఘటన స్థలికి పోలీసులు**

ప్రమాదం సమాచారం అందుకున్న పదర పోలీసులు, ఆలయ అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి గల కారణాలపై దర్యాప్తు చేస్తున్నారు. ప్రభుత్వం, దేవస్థానం కమిటీ స్పందించి తమకు జరిగిన నష్టాన్ని గుర్తించి ఆదుకోవాలని కోరారు.

**ప్రమాదస్థలికి ఎమ్మెల్యే**

మద్దిమడుగు జరిగిన ప్రమాదవ స్థానాలకు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వెళ్లారు. కాలిపోయిన దుకాణాలను పరిశీలించి బాధితులను పరామర్శించారు. బాధితులకు అన్ని విధాలుగా అందవుగా ఉంటామని ప్రభుత్వం తరపున అవసరమైన సాయం అందిస్తామని స్పష్టం చేశారు.



## మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35వ వర్ధంతి

**టీ మీడియా, మే 21, రామకృష్ణాపూర్:**

క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని రాజీవ్ చౌక్ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి పట్టణ కాంగ్రెస్ నాయకులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ దేశం కోసం తమ కుటుంబాన్ని అంకితం చేసిన గాంధీ కుటుంబం చేసిన సేవలు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని విశ్వసించిన రాజీవ్ గాంధీ విద్య,విజ్ఞానం, సాంకేతికతకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలిపారు.నేడు డిజిటల్ ఇండియా,ఐటీ రంగ అభివృద్ధికి రాజీవ్ గాంధీ ఆలోచనలు, సంస్కరణలే పునాది అని చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు,మహిళ నాయకురాళు ళ్ళ,తదితరులు పాల్గొనడం జరిగింది.

## ధాన్యాన్ని కొనుగోలు చేయాలని బీజేపీ ధర్నా

**టీ మీడియా,మే 21పెబ్బేరు :**



పెబ్బేరు పట్టణంలోనీ తహసిల్దార్ ఆఫిస్ ముందు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో రైతుల ప్రధాన సమస్య అయిన దాన్య సేకరణ ను వేగవంతం చేయాలనీ లేని యెడల పెద్దఎత్తున ధర్నాకు పిలుపు నిస్తామని తహసిల్దార్ కు తెలియజేయడం జరిగింది మండల తహసిల్దార్ ఆఫీస్ ముట్టడి కార్యక్రమానికి విచ్చేసిన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ రైతులు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తరుగు పేరిట జరుగుతున్న మోసాలు కొనుగోలులో ఆలస్యం కారణంగా ఆకాల వర్షాలతో రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని కావున వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు మొగిలి రాఘవేంద్ర గౌడ్ జిల్లా కౌన్సిల్ మెంబర్ రంగస్వామి గౌడ్ పెబ్బేరు మండల అధ్యక్షుడు ఆడెం నాగరాజు జిల్లా విద్యాసెల్ కన్వీనర్ నరసింహనాయుడు ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు చింతల రామకృష్ణ కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కశిరెడ్డి వెంకట్ రామ్ రెడ్డి జిల్లా బీజేవైఎం నాయకులు చింతకాయల శివ పట్టణ ప్రధాన కార్యదర్శులు సర్వేశ్వర్ గౌడ్ మోతే రాఘవేంద్ర గోనెలఅరవింద్ బాలకృష్ణ మండల ప్రధాన కార్యదర్శిలు గోవిందునాయుడు శాఖాపూర్ రఘు గంధం శివ బలరాం వడ్డె ప్రసాద్ వడ్డే తిరుపతయ్య సతీష్ విరాంజనేయలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల శ్రేయస్సు కోసం జీవితాలను అంకితం

**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :**



రాజీవ్ గాంధీ కుటుంబమంతా ప్రజల శ్రేయస్సు కోసం పాటు పడుతూ జీవితాలను ప్రజలకు అంకితం చేశారని వనపర్తి డిసిసి చీఫ్, రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేన రెడ్డి అన్నారు. గురువారం దివంగత భారత మాజీ ప్రధానమంత్రి రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో ఉన్న రాజీవ్ గాంధీ చౌరస్తా లో ఆయన విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే మేఘా రెడ్డితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ కార్యాలయంలో రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శివసేన రెడ్డి మాట్లాడుతూ ఆధునిక భారత నిర్మాణానికి బాటలు వేసిన రాజీవ్ గాంధీసాంకేతికత, టెలికాం, విద్యా రంగాల్లో సంస్కరణలతో దేశాభివృద్ధికి పునాది వేశారన్నారు. అలాగే 1984లో భారత ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టిన రాజీవ్ గాంధీ, దేశంలో సాంకేతిక రంగ అభివృద్ధికి విశేష ప్రాధాన్యత ఇచ్చారు. కంప్యూటర్ రంగం, టెలికమ్యూనికేషన్ వ్యవస్థల విస్తరణకు బాటలు వేసి, సమాచార సాంకేతిక విప్లవానికి పునాది వేశారు. గ్రామీణ ప్రాంతాలకు సైతం టెలిఫోన్ సేవలు విస్తరించే దిశగా చర్యలు చేపట్టారు. విద్యా రంగంలో నూతన వరవడితో విద్యా విధానాన్ని అమలు చేస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేశారు. గ్రామీణ విద్యాభివృద్ధి కోసం నవోదయ విద్యాలయాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. యువతకు అవకాశాలు పెంచే దిశగా అనేక విధాన నిర్ణయాలు తీసుకున్నారు.

దేశ పరిపాలనలో వికేంద్రీకరణకు ప్రాధాన్యత ఇస్తూ స్థానిక సంస్థలకు అధిక అధికారాలు కల్పించాలనే దిశగా ఆలోచనలు తీసుకువచ్చారు. పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతానికి చర్యలు చేపట్టారు. దేశాన్ని ఆధునిక భారతంగా తీర్చిదిద్దాలనే లక్ష్యంతో పనిచేసిన రాజీవ్ గాంధీ సేవలను ,భారత అభివృద్ధి ప్రయాణంలో ఆయన తీసుకువచ్చిన సంస్కరణలు కీలక మలుపుగా నిలిచాయని కొనియాడారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం తెలంగాణ ప్రభుత్వం కూడా యువత అభివృద్ధి డిజిటల్ పురోగతి క్రీడలు, ఉపాధి అవకాశాల కల్పనకు కట్టుబడి పనిచేస్తుందని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మచారి, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి, జిల్లా కార్యవర్గ సభ్యులు జనార్ధన్ సాగర్, గంధం శరవంద, కోళ్ల వెంకటేష్, పలువురు కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా వైప్ ప్రెసిడెంట్ పాండు సాగర్, యాదగిరి, కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

# భారత నిర్మాణమే రాజీవ్ గాంధీకి నిజమైన నివాళి

- **డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**

**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :**



మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా గురువారం వనపర్తి జిల్లా కేంద్రం రాజీవ్ చౌక్ లో గల రాజీవ్ గాంధీ విగ్రహానికి రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పూలు వేసి , దేశానికి ఆయన చేసిన త్యాగాలను, సేవలను స్మరించుకుంటూ ఘనంగా నివాళులర్పించారు.చిన్నారెడ్డి మాట్లాడుతూదేశ సమగ్రత, శాంతి, ప్రజాస్వామ్య విలువలు పరిరక్షణ కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప నాయకుడు రాజీవ్ గాంధీ అని అన్నారు.యువతకు ఓటు హక్కు కల్పించడంతో పాటు ఐటీ రంగాన్ని దేశానికి పరిచయం చేసి భారతదేశ ముఖచిత్రాన్ని మార్చిన మహోన్నత నాయకుడు రాజీవ్ గాంధీ అని తెలిపారు.రాజీవ్ గాంధీ హయాంలో గ్రామపంచాయతీలకు అన్ని హక్కులు కల్పిస్తూ పల్లెలు, తాండాలు అభివృద్ధి జరిగే విధంగా కృషి చేశారని అన్నారు.దేశంలోని ప్రముఖ ప్రభుత్వ విభాగాల్లో కంప్యూటర్ల వినియోగాన్ని ప్రారంభించిన తొలి నాయకుడు రాజీవ్ గాంధీ అని దాని ఫలితంగా టెలికాం , బ్యాంకింగ్, విద్యా రంగాలలో ఆధునీకరణ మొదలైంది అని అన్నారు.రాజీవ్ గాంధీ వర్ధంతిని దేశవ్యాప్తంగా ఉగ్రవాద వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తున్న సందర్భంగా ప్రతి భారతీయుడు హింసకు వ్యతిరేకంగా , శాంతి సామరస్యం సౌభ్రాతృత్వాన్ని పరిరక్షించాలని అన్నారు. సమైక్యతే మన శక్తి శాంతియుత భారతమే మన లక్ష్యం అని దృఢ సంకల్పంతో ముందుకు సాగాలని చిన్నారెడ్డి పిలుపునిచ్చారు.దేశ ప్రధానిగా నరేంద్ర మోడీ విఫలం అయ్యారని,దేశ ప్రజలకు ప్రత్యామ్నాయ ఆశగా రాహుల్ గాంధీ ఎదుగుతున్నారని, రానున్న రోజుల్లో ఆయన దేశ ప్రధానమంత్రి కావడం ఖాయమని చిన్నారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య , వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీమాజీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు తిరుపతయ్య, వనపర్తి జిల్లా ప్లీడర్ కిరణ్ కుమార్ , వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ సెక్రెటరీ బ్రహ్మం, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కోళ్ల వెంకటేష్, వనపర్తి సింగల్ విండో మాజీ అధ్యక్షులు సహదేవుడు, వనపర్తి జిల్లా ఏఐపిసి అధ్యక్షుడు నాగార్జున,వనపర్తి పట్టణ ప్రధాన కార్యదర్శి బాబా, వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, కౌన్సిలర్ పీతంబర్ నాయక్ , ఎత్తం చరణ్ రాజ్, సీనియర్ నాయకులు పాండు రావు, యాదగిరి, నందిమల్ల రాము,ద్వారపోగు విజయ్ బాబు,ఎంట్ల రవి, శివశంకర్, బాల్ రాజు, చెన్నయ్య, శ్రీనివాస్ రెడ్డి, కమ్మర్ రెహమాన్, బొట్టు శీను,రాములు, శ్రీనివాస్, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గట్టు రాజు,కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పోక్సో బాధితులకు సేవలు అందించడమే ఉద్దేశం

- **డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి**

**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :**



పోక్సో కేసుల బాధితులకు తదుపరి మానసిక క్షోభ కలగకుండా, వారి గోప్యతను కాపాడుతూ తగిన భద్రతను కల్పిస్తూ భరోసా కేంద్రాలు అండగా నిలుస్తున్నాయని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి పేర్కొన్నారు. గురువారం వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో డీఎస్పీ కార్యాలయ సమీపంలో ఏర్పాటు చేసిన "భరోసా సెంటర్" ఏఆర్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జిమ్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల్ల చిన్నా రెడ్డి, తూడి మేఘా రెడ్డి, ఎల్ ఎస్ చాహన్ ముఖ్య అతిథులుగా హాజరై భరోసా కేంద్రం, జిమ్ సెంటర్‌ను ప్రారంభించారు.వీరితోపాటు ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, జిల్లా ఎస్పీ సునీత రెడ్డి, అదనపు ఎస్పీ రాజేష్, ఏఆర్ అదనపు ఎస్పీ వీరారెడ్డి, మీనా తదితరులు పాల్గొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక క్రీడా యువజన వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ టోర్నమెంట్‌లో పోలీస్ జట్టు విజేతగా నిలవగా, ఉపాధ్యాయుల జట్టు రన్నరప్‌గా నిలిచింది. అనంతరం పోలీసు సిబ్బందికి నూతన క్యాప్స్‌ను పంపిణీ చేశారు.డీఎస్పీలు బాలాజీ నాయక్, గిరి ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి ఇతర అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## వడ్ల స్వామికి శ్రద్ధాంజలి

**టీ మీడియా, మే 21,పెబ్బేరు :**



పెబ్బేరు మండలంలోని వై శాఖపూర్ గ్రామానికి చెందిన వడ్ల స్వామి స్వర్గస్తులైనారు స్వగ్రామం వై శాఖాపూర్ అయినప్పటికీ వృత్తిరీత్యా రాంపురం గ్రామంలో చేతివృత్తిలో కమ్మరి వడ్ల పని చేస్తూ తలలో నాలుకలా అందరిలో ఒకడిగా ఉండి మా గ్రామంలో వడ్ల స్వామి నివసించారు కొద్దిరోజుల క్రితం అస్వస్థకు గురికావడంతో వారు స్వర్గస్తులు అయ్యారు అని వారి కొడుకుల ద్వారా సమాచారం తెలుసుకున్న రాంపురం గ్రామ సర్పంచ్ గ్రామపెద్దలు శాఖాపూర్ గ్రామానికి వెళ్లి ఆయన పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఆయన మరణం మా గ్రామానికి తీరని లోటు అని అన్నారు అలాగే ఆయనపై ఉన్న అభిమానంతో సర్పంచ్ మహేశ్వరమ్మ శివరాజు 10 000 రూపాయలు ఆలయకమిటీ తరపున 10 000 రూపాయలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు శేఖర్ రెడ్డి శివరాజు రాంమోహన్ రెడ్డి లక్ష్మన్న సత్యనారాయణ రెడ్డి ఈశ్వర్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి మొగులన్న గోకారి మన్నెం మూర్తి,సాయి శివ తదితరులు పాల్గొన్నార.

# జల్సాలకు అలవాటు పడి

- **రైళ్లలో రైల్వే ఇంజినీర్ చోరీలు**

**టి మీడియా, మే 21, అనంతపురం :**



అతనో రైల్వే ఇంజినీర్. రాత్రైతే అతనిలో దాక్కున్న ఓ దొంగ మేల్కొంటాడు. చీకటి పడగానే తాను పనిచేసే రైల్వేస్టేషన్ మీదుగా వెళ్లే ఓ రైలు ఎక్కుతాడు. బోగీలన్నీ తచ్చాడుతూ గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులను ఓ కంట కనిపెడతాడు. ఎక్కువ సామగ్రితో ఉన్న బ్యాగులను చోరీ చేసి తర్వాతి స్టేషన్‌లో దిగిపోతాడు. వాటిలోని నగలు, సెల్‌ఫోన్లు, విలువైన వస్తువులు అమ్ముకొని సొమ్ము చేసుకోవడం అలవాటుగా మార్చుకున్నాడు. గత రెండేళ్లుగా ఇలా ఏడు దొంగతనాలు చేసిన అతడు ఎట్టకేలకు పోలీసులకు చిక్కాడు.ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగం, చేతినిండా జీతం ఉన్నా జల్సాలకు అలవాటుపడి దొంగగా మారిన ఓ రైల్వే జూనియర్ ఇంజినీర్ కథ ఇది. అనంతపురం జిల్లా యాడికి మండలానికి చెందిన పి.బాలరాజు 2013లో రైల్వేశాఖలో సాధారణ ఉద్యోగిగా ప్రస్థానం ప్రారంభించాడు. 2023లో అదే శాఖలో జూనియర్ ఇంజినీర్‌గా ఉన్నత ఉద్యోగం సాధించాడు. 2024 నుంచి కర్నూలు జిల్లా ఆదోని రైల్వేస్టేషన్‌లో జేఈగా విధులు నిర్వహిస్తున్నాడు. అయితే, విలాసవంతమైన జీవితానికి, జల్సాలకు అలవాటుపడిన బాలరాజు అక్రమ సంపాదన కోసం రైళ్లలో దొంగతనాలకు తెరలేపాడు. గత నెల 14వ తేదీన ఓ రైలులో ప్రయాణిస్తున్న కర్ణాటకకు చెందిన ఆర్మీ ఉద్యోగి విలువైన బ్యాగును ఇతడు చాకచక్యంగా దొంగిలించాడు.

**చోరీకి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు**

బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన నంద్యాల రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. రైల్వేస్టేషన్లలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులకు రైల్వే జేఈ బాలరాజే ఈ చోరీకి పాల్పడినట్లు స్పష్టమైన ఆధారాలు లభించాయి. దీంతో నిఘా పెట్టిన పోలీసులు నిందితుడిని కర్నూలులో అరెస్ట్ చేశారు. అతని వద్ద నుంచి చోరీకి గురైన బంగారు ఆభరణాలు, ల్యాప్‌టాప్‌లు, సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. గౌరవప్రదమైన ఉద్యోగంలో ఉంటూ దొంగతనాలకు పాల్పడి కటకటాలపాలైన ఈ ఇంజినీర్ వ్యవహారం రైల్వే శాఖలో తీవ్ర కలకలం రేపింది.



# పర్యాటక ప్రాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలి

- **జిల్లా కలెక్టర్ అంకిత్**

**టి మీడియా, మే 21,భద్రాద్రి కొత్తగూడెం:**

ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహిస్తున్న పర్యాటక వారోత్సవాల సందర్భంగా జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ అంకిత్ గురువారం ఐడిఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, పర్యాటక శాఖ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సహజ సిద్ధమైన అటవీ ప్రాంతాలు, జలాశయాలు, ఆధ్యాత్మిక క్షేత్రాలు, పర్యావరణ పర్యాటక ప్రాంతాలు విస్తారంగా ఉన్నాయని తెలిపారు. జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతాలైన కిన్నెరసాని, భద్రాచలం దేవస్థానం, తుమ్మలచెరువు, బెంగాలపాడు, పర్ణశాల తదితర ప్రాంతాలను సోషల్ మీడియా వేదికల ద్వారా దేశవ్యాప్తంగా ప్రజలకు చేరవేయాల్సిన అవసరం ఉందన్నారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ వీడియోలు, ఫోటోలు, ప్రత్యేక కథనాల ద్వారా పర్యాటక ప్రాంతాల విశిష్టతను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.జిల్లాలో పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, చిన్న వ్యాపారులు, హస్తకళాకారులు, గిరిజన ఉత్పత్తుల విక్రేతలకు ఆదాయం పెరిగే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు . జిల్లాలోని పర్యాటక ప్రదేశాల సహజ సౌందర్యం, ఆధ్యాత్మిక ప్రాధాన్యత, చారిత్రక విశేషాలను ఆకర్షణీయంగా ప్రజలకు చేరవేస్తే మరింత మంది పర్యాటకులు జిల్లాకు వచ్చే అవకాశముందని తెలిపారు.సోషల్ మీడియా ద్వారా పర్యాటక ప్రాంతాల ప్రచారం వేగంగా విస్తరిస్తోందని, యువత ఎక్కువగా డిజిటల్ వేదికలను వినియోగిస్తున్న నేపథ్యంలో ఇన్‌ఫ్లుయెన్సర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ సూచించారు. పర్యాటక ప్రాంతాల్లో పరిశుభ్రత పరిరక్షణ, ప్రకృతి సంరక్షణ, స్థానిక సంప్రదాయాలకు గౌరవం కల్పించేలా ప్రచారం చేయాలని తెలిపారు. జిల్లాలోని ప్రతి పర్యాటక ప్రాంతానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావడంలో అందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.అనంతరం పర్యాటక వారోత్సవాల్లో భాగంగా జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశేషాలు, చారిత్రక ప్రాధాన్యత, సందర్శనీయ స్థలాల వివరాలతో రూపొందించిన గోడపత్రికను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పర్యాటక శాఖ, జిల్లా క్రీడా శాఖ అధికారి పరందామరెడ్డి , వివిధ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల జీవితంపై చేతిరాత ప్రభావం

• పలుస శంకర్ గౌడ్




**టీ మీడియా, మే 21, వనపర్తి బ్యూరో :** విద్యార్థుల అందమైన చేతిరాత వారి భావి జీవితంపై చక్కని ప్రభావం చూపుతుందని సాహితీ కళా వేదిక జిల్లా అధ్యక్షుడు పలుస శంకర్ గౌడ్ అన్నారు. గురువారం స్థానిక రేడియంట్ హై స్కూల్ లో న్యూ స్కిల్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చేతిరాత శిక్షణ శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ పిల్లల అందమైన చేతిరాత వారిలో క్రమ శిక్షణను,ఏకాగ్రతను, తప్పులు లేకుండా రాసే చిత్తశుద్ధిని అలవాటు చేస్తుందన్న పరిశోధకుల అభిప్రాయాన్ని గుర్తు చేశారు.చక్కని చేతిరాత విద్యార్థులకు మంచి మార్కులను,గురువుల అభిమానాన్ని పొందేలా చేస్తుందని శంకర్ గౌడ్ పేర్కొన్నారు.వేసవి సెలవులలో తల్లిదండ్రులు తమ పిల్లలను ఈ వైపుగా ప్రోత్సహించడం అభినందనీయమని ఆయన తెలిపారు.ఈనాటి కార్యక్రమంలో చేతిరాత శిక్షణ నిపుణులు తరుణ్ మాస్టర్,వ్యాఖ్యాత బైరోజు చంద్ర శేఖర్,రామన్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మెన్ దేశి రాములు,బండారు శ్రీనివాస్, నాగేశ్వర రెడ్డి, మద్దిలేటి విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి సేవించే సరఫరా చేసే వారిని శిక్షిస్తాము

• పట్టణ ఎస్సై శ్రీధర్



**టీ మీడియా, మే 21, రామకృష్ణాపూర్:** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ మంచిర్యాల నార్కోటిక్ టీమ్ సమన్వయంగా నార్కోటిక్ స్నిపర్ డాగ్ స్క్వాడ్ తో బిజోన్, ఏరియా హాస్పిటల్,పరిసర ప్రాంతాల్లో గురువారం అనుమానాస్పద ప్రదేశాల్లో ఆకస్మాక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాలు, అలాగే చిన్నపిల్లలకు మత్తు పదార్థాలు కల్పిన చాక్లెట్లు , గుట్కా-సిగరెట్లు వంటి నిషేధిత వస్తువులు విక్రయించిన పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని యువత మత్తు పదార్థాలకు బానిస కాకుండా తమ భవిష్యత్తును కాపాడుకోవాలని చెప్పారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. గంజాయి మాదకద్రవ్యాల నియంత్రణ,యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడడం లక్ష్యంగా ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్సై చెప్పారు.ఈ తనిఖిలలో ఆంటీ నార్కోటిక్ వింగ్ సిబ్బంది,ఆర్కెపి పోలీసులు పాల్గొన్నారు

## బాట గంగమ్మ వరకు క్యూలైన్

• ఉదయం 6కి రావాలని టీటీడీ సూచన



**టి మీడియా, మే 21, తిరుమల :** తిరుమలలో శ్రీవారి దర్శనానికి రెండో రోజూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు పూర్తిగా నిండిపోయి బాట గంగమ్మ ఆలయం వరకు భక్తులు బారులు తీరారు. సర్వదర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతుండటంతో శుక్రవారం ఉదయం 6 గంటల వరకు భక్తులెవరూ క్యూలైన్?లోకి రావొద్దని టీటీడీ సూచించింది.శ్రీవారి దర్శనానికి రెండో రోజూ భక్తుల రద్దీ కొనసాగుతోంది. వైకుంఠం క్యూ కాంప్లెక్సులు, నారాయణగిరి ఉద్యానవన షెడ్లు పూర్తిగా భక్తులతో నిండిపోయి బాట గంగమ్మ ఆలయం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు. శ్రీవారి దర్శనానికి 24 గంటలకు పైగా సమయం పడుతుండటంతో శుక్రవారం ఉదయం ఆరు గంటలకు క్యూలైన్‌లోకి చేరుకోవాలని టీటీడీ ప్రకటించింది. దీంతో భక్తులు వెనుతిరిగి పీఏసీ సముదాయాలకు చేరుకుంటున్నారు.

**వసతి గదులకు బారులు**

సీఆర్వో వద్ద వసతి గదుల కోసం భక్తులు బారులు తీరారు. కళ్యాణకట్టలో తలనీలాలు సమర్పించేందుకు అధిక సంఖ్యలో భక్తులు క్యూలైన్‌లో వేచి ఉన్నారు. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి 30 గంటల సమయం పడుతోంది. ప్రస్తుతం ఆక్టోపస్ భవనం క్యూలైన్ వరకు భక్తులు వేచి ఉన్నారు.

**మంత్రి ఆనం శ్రీవారి దర్శనం**

హిందూ ధర్మానికి, ఆచార వ్యవహారాలకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేసిందని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. వీఐపీ ప్రారంభ విరామ దర్శన సమయంలో ఆయన తిరుమల శ్రీవారిని దర్శించుకున్నారు. టీటీడీ అధికారులు ఆయనకు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం ఆలయంలోకి వెళ్లిన మంత్రి స్వామివారిని దర్శించుకొని మొక్కులు చెల్లించారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో పండితులు ఆశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. అన్ని వర్గాలకూ సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలు అందిస్తున్న సీఎం చంద్రబాబుకు, రాష్ట్ర ప్రభుత్వానికి శ్రీవారి ఆశీస్సులు నిండుగా ఉండాలని ప్రార్థించినట్లు మంత్రి చెప్పారు.

## ఎక్సైజ్ శాఖకు భారీగా పెరిగిన ఆదాయం

(మొదటిపేజీ తరువాయి..)

అధికారులు భావిస్తున్నారు. ఎన్నికల కాలం, పండుగల సీజన్, కొత్త సంవత్సర వేడుకల సమయంలో విక్రయాలు భారీగా పెరిగాయని అంచనా వేస్తున్నారు.ఈ ఆదాయంలో అత్యధిక భాగం మద్యం విక్రయాల ద్వారా వచ్చింది. రాష్ట్రవ్యాప్తంగా లిక్కర్, బీర్ల అమ్మకాల ద్వారా రూ.40,209 కోట్ల ఆదాయం వచ్చిందని పేర్కొన్నారు. గతేడాది పోలిస్తే లిక్కర్ వినియోగం 2 శాతం పెరగ్గా బీర్ల అమ్మకాలు 9 శాతం తగ్గినట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. వేసవికాలంలో బీర్ల డిమాండ్ ఉన్నా మొత్తం ఏడాదిని పరిగణనలోకి తీసుకుంటే తగ్గుదల నమోదు అయ్యింది.

**డిసెంబర్‌లో రూ.5 వేల 51 కోట్ల మద్యం అమ్మకాలు**

మద్యం విక్రయాలతో పాటు, లైసెన్సింగ్ ప్రక్రియ ద్వారాభారీ ఆదాయం సమకూరింది. రాష్ట్రవ్యాప్తంగా మద్యం దుకాణాల లైసెన్సుల కోసం వచ్చిన 95,628 దరఖాస్తుల ద్వారా రూ.2,869 కోట్ల రాబడి వచ్చిందని అధికార వర్గాలు తెలిపాయి. రాష్ట్రంలో పనిచేస్తున్న 2,620 ఎ-4 రిటైల్ మద్యం దుకాణాల వార్షిక అద్దె ఫీజుల రూపంలో మరో రూ.1,771 కోట్లు అనుమతి పొందిన 1,214 బార్ అండ్ రెస్టారెంట్ల నుంచి వార్షిక లైసెన్స్ ఫీజుల రూపంలో రూ.549 కోట్లు సమకూరాయి. 2025-26 ఆర్థిక సంవత్సరంలో మొత్తం 3,08291 వేల కేసుల లిక్కర్, 3,08734 వేల కేసుల బీర్లు అమ్ముడుపోయాయి. 2023-24లో 5.48 కోట్ల కేసుల బీర్లు అమ్ముడు పోగా 2024-25లో 5.31 కోట్లు కేసుల బీర్లు మాత్రమే అమ్మకాలు జరిగి మూడు శాతం తగ్గాయని ఎక్సైజ్ శాఖ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. జిల్లాల వారీగా చూస్తే హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, వరంగల్, ఖమ్మం, నిజామాబాద్ వంటి పట్టణీకరణ అధికంగా ఉన్న ప్రాంతాల్లో విక్రయాలు ఎక్కువగా జరిగాయి. పంచాయతీ ఎన్నికలు, క్రిస్మస్, నూతన సంవత్సర వేడుకలతో ఒక్క డిసెంబర్‌లో రూ.5. 51 వేల కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరిగాయి. ఇది రాష్ట్ర చరిత్రలో నెలవారీ అత్యధిక విక్రయాల్లో ఒకటిగా నిలిచింది.

**రికార్డు స్థాయిలో బడ్జెట్?**

బడ్జెట్ అంచనాల ప్రకారం రాష్ట్ర ఎక్సైజ్ డ్యూటీల కింద ప్రభుత్వం భారీ వసూళ్లు ఆశించినా రూ.23,359 కోట్లు మాత్రమే ప్రత్యక్ష ఎక్సైజ్ సుంకంగా ఖజానాకు చేరాయి. ఐనా రాబడి మాత్రం రికార్డు స్థాయిలో ఉండటం గమనార్హం. కొత్త బ్రాండ్లకు అనుమతివ్వడం, అక్రమ బెల్ట్‌షాపులపై కఠిన చర్యలు తీసుకోవడం, పన్ను లీకేజీలు తగ్గించడం, డిజిటల్ ట్రాకింగ్ వ్యవస్థను బలోపేతం చేయడం వంటి చర్యలు ఆదాయ పెరుగుదలకు కారణాలుగా అధికారులు చెబుతున్నారు.

## సమ్మక్క కుటుంబానికి 50 కిలోల బియ్యం, నిత్యవసరలు



**టీ మీడియా, మే 21, రామకృష్ణాపూర్:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ లోని 3వ వార్డ్ ఇందిరానగర్‌కు చెందిన మంద సమ్మక్క కుటుంబాన్ని స్థానిక నాయకురాలు కంటే విజయ,సిరి ఫౌండేషన్ సభ్యులు పరామర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.సిరి ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు,డాక్టర్ రాజా రమేష్ ఆదేశాల మేరకు కుటుంబానికి 50 కిలోల బియ్యం తో పాటు నిత్యవసర సరుకులను గురువారం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలనే లక్ష్యంతో సిరి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నట్లు సభ్యులు చెప్పారు.ఈ కార్యక్రమంలో సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకులు సరిగమల తిరుపతి, అధ్యక్షులు కడగొండ సాయి కుమార్, సిరి ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రెండు వారాలుగా తాగునీటి కార్మికుల సమ్మె

• చుక్క నీరందక అల్లాడుతున్న 500 గ్రామాల ప్రజలు



**టి మీడియా, మే 21, అనంతపురం :** ఒకపక్క ఎండలు భగభగా మండుతుంటే దానికి తోడు చుక్కనీరు అందక 500 గ్రామాల ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోవడంతో పాటు ప్రధాన తాగునీటి పథకాల నిర్వహణ లోపాలు, కార్మికుల సమ్మెల కారణంగా నీటి సరఫరా నిలిచిపోయింది. గత వైఎస్సార్సీపీ హయాంలో సత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ అస్తవ్యస్తంగా మారడంతో ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు.

**దాహార్తితో అల్లాడిపోతున్న ప్రజలు**

ఉమ్మడి అనంతపురం జిల్లాలో తాగునీటి కష్టాలను తీర్చడానికి శ్రీ సత్యసాయి తాగునీటి సరఫరా ప్రాజెక్టును 1995 మార్చిలో సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ప్రారంభించింది. సుమారు 900 గ్రామాలకు తాగునీరు అందించేందుకు ప్రణాళిక చేశారు. పథకం నిర్వహణకు ప్రభుత్వం ప్రత్యేక బోర్డును ఏర్పాటు చేసి ఏటా నిధులు మంజూరు చేసేది. తాగునీటి పథకంలో 572 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. ఎల్ అండ్ టీ సంస్థ నిర్వహణలో ప్రజలకు నీటి సరఫరా బాగానే జరిగేది. వైఎస్సార్సీపీ హయాంలో నిధులు విడుదల చేయకపోవడంతో ఆ సంస్థ బాధ్యతల నుంచి తప్పుకుంది. వైఎస్సార్సీపీ ప్రభుత్వం కొనసాగిన ఐదేళ్లు వేతనాల కోసం కార్మికులకు సమ్మెలు తప్పలేదు. నిర్వహణ లోపాలు, కార్మికుల సమ్మెతో నీటి సరఫరా ఆగిపోయి ప్రజలు దాహార్తితో అల్లాడిపోతున్నారు.

**బకాయిల చెల్లింపుపై కార్మికుల సమ్మె**


జగన్ పాలనలో శ్రీసత్యసాయి తాగునీటి పథకం పూర్తిగా నిర్వీర్యమైంది. అప్పటి నుంచి ఉన్న సమస్యలు ఇప్పుడూ కొనసాగుతూనే ఉన్నాయి. దీంతో గత ఏడాది నవంబర్ నుంచి 5 నెలల వేతనాలు ప్రభుత్వం విడుదల చేయలేదు. కార్మికులు ఈ నెల 2వ తేదీ నుంచి సమ్మెబాట పట్టారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఉన్న పంపులు నిలిపివేసి గ్రామాలకు నీరు వెళ్లకుండా అడ్డుకొని ధర్నాకు దిగారు. కార్మికులకు వేతనాలు చెల్లించాలని సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశించినా చర్యలు మాత్రం చేపట్టలేదు. వెంటనే బకాయిలో ఉన్న వేతనాలు విడుదల చేయాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. వేతన బకాయిలు చెల్లింపుపై అధికారులు హామీ ఇవ్వలేకపోవడంతో కార్మికులు సమ్మెను కొనసాగిస్తున్నారు.

**సమస్యను పరిష్కరించాలంటున్న స్థానికులు**

వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో గ్రామాల్లో సైతం భూగర్భ జలాలు అడుగంటిపోయి ప్రజలు దాహార్తితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. శ్రీ సత్యసాయి తాగునీటి పథకం నుంచి నీరందే 500 గ్రామాల్లో ప్రజలు ఇప్పటికే అనేక చోట్ల రోడ్డెక్కి ఆందోళన చేస్తున్నారు. ఇప్పటికైనా తాగునీటి సమస్యను ప్రభుత్వం పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. వేతన బకాయిల విడుదల కోసం ప్రభుత్వాన్ని కోరామని, దస్త్రంలో సంతకాలు చేస్తే ఆర్థికశాఖ వెంటనే నిధులు విడుదల చేస్తుందని శ్రీసత్యసాయి తాగునీటి పథకం అధికారులు చెబుతున్నారు. శ్రీసత్యసాయి తాగునీటి పథకం నిర్వహణ కోసం బడ్జెట్ కేటాయిస్తామని, పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తానని ఆ మేరకు శ్రీసత్యసాయి బాబాకు హామీ ఇచ్చినట్లు సీఎం చంద్రబాబు కలెక్టర్ల సమావేశంలో చెప్పారు. సీఎం చంద్రబాబు హామీ నెరవేరితే కార్మికులు, నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దక్కనుంది.

# కాళేశ్వరంలో ప్రారంభమైన సరస్వతీ అంత్యపుష్కరాలు

• జూన్ 1 వరకు జరగనున్న సరస్వతీ పుష్కరాలు



**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** దక్షిణకాశీగా భాసిల్లుతున్న కాళేశ్వర ముక్తీశ్వర త్రివేణి సంగమ తీరాన సరస్వతీ అంత్య పుష్కరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారుజామున 5.43 గంటలకు అంత్య పుష్కరాలను కంచికామకోటి పీఠాధిపతి శ్రీ విజయేంద్ర సరస్వతి, మంత్రి శ్రీధర్‌బాబు లాంఛనంగా ప్రారంభించారు. నేటి నుంచి 12 రోజుల పాటు నిర్వహించే సరస్వతీ పుష్కర ఏర్పాట్లతో త్రివేణి సంగమం కాంతులీనుతోంది. పుష్కర స్నానం ఆచరించేందుకు వచ్చే భక్తులకు ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే ఆదేశించారు.త్రివేణి సంగమ తీరమైన కాళేశ్వరం పుణ్యక్షేత్రంలో సరస్వతీ అంత్యపుష్కరాలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. గోదావరి, ప్రాణహిత, సరస్వతి నదుల సంగమంలో నేటి నుంచి నుంచి జూన్ 1 వరకు జరగనున్న అంత్య పుష్కరాలకు రాష్ట్ర ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసింది. గతేడాది జరిగిన ఆది పుష్కరాల మాదిరిగానే అంత్య పుష్కరాలకి అన్ని రకాల ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలకు దాదాపు 30 లక్షలమంది వరకు హాజరవుతారని అంచనా వేసిన ప్రభుత్వం భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేసింది.

**200 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘా**

భక్తులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా దాదాపు 30.63 కోట్ల నిధులు కేటాయించి పనులు పూర్తిచేసింది. ఎండ తీవ్రత దృష్ట్యా కాయర్ మ్యాట్లు, చలువపందిళ్లు, ఉ=ూ ప్యాకెట్లు అందుబాటులో ఉంచారు. అధిక సంఖ్యలో వచ్చే భక్తుల కోసం పుష్కర ఘాట్ పరిసరాల్లోని 245 ఎకరాల్లో లక్షా 70 వేల వాహనాలు పార్కింగ్ చేసేలా ఏర్పాట్లు చేశారు. బీటీ రోడ్ల నిర్మాణాలు పూర్తిచేశారు. 200 సీసీ కెమెరాలతో పటిష్ఠ నిఘాతోపాటు 300 మంది వైద్య అధికారులు, సిబ్బందితో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటుచేశారు పుష్కర ఘాట్లవద్ద 100 మంది గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పుష్కర ఘాట్లు, టెంట్ సిటీలు, పార్కింగ్ ప్రాంతాల్లో నిరంతరాయంగా కరెంటు సరఫరా చేసేలా చర్యలు చేపట్టారు.

**తొమ్మిది హారతులు**


పుష్కరాలతో జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర క్షేత్రం సరికొత్త శోభ సంతరించుకుంది. సరస్వతీ ఘాట్ వద్ద హారతుల వేదికను సర్వాంగసుదరంగా ముస్తాబు చేశారు. కాశీ నుంచి వచ్చే పండితులు తొమ్మిది హారతులు చేపట్టనున్నారు. పుష్కర ప్రారంభం నుంచి ముగింపు వరకు నిత్యం ఓ హోమక్రతువు నిర్వహించనున్నారు. చివరిరోజు రుద్రయాగానికి సన్నాహాలు చేస్తున్నారు. సరస?వతీ ఘాట్ వద్ద భారీ వ్యయంతో చేపట్టిన సెట్టింగులు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. గోదావరి తీరం వద్ద హెలిప్యాడ్ ఏర్పాట్లు చేశారు.

**భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా**

అంత్యపుష్కరాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా జరుపుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆకాక్షించారు. పుష్కర స్నానాలు ఆచరించేందుకు తరలి వచ్చే భక్తులు ఏ ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. భక్తుల రాకపోకలకు ఆటంకం లేకుండా ట్రాఫిక్ నియంత్రణ చేయాలని దిశానిర్దేశం చేశారు. పుష్కర స్నానం ఆచరించడం ద్వారా తెలిసీ తెలియక చేసిన పాపాలన్నీ నశించిపోయి అనంత పుణ్యం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. రోజుకు ఒక పీఠాధిపతి ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారి దర్శనానికి వచ్చే భక్తుల కోసం సకల సౌకర్యాలు కల్పించినట్లు ఆలయ అధికారులు వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ బస్‌డిపోల నుంచి కాళేశ్వరానికి 3,360 బస్సులు ఏర్పాటు చేశారు. పోలీసు శాఖ 2500 మందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేసింది.

# మరో 6 రోజుల పాటు వడగాల్పులు

• పిడుగురాళ్లలో 48 డిగ్రీల ఉష్ణోగ్రత




**టి మీడియా, మే 21, అమరావతి బ్యూరో:** రాష్ట్రంలో మరో 6 రోజుల పాటు వడగాల్పులు తప్పవని విశాఖ వాతావరణ కేంద్రం తెలిపింది. రానున్న మొదటి 3 రోజులపాటు ఉత్తర, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో తీవ్ర వడగాలులు వీచే అవకాశం ఉన్నందున ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. రానున్న 24గంటల్లో కృష్ణా, ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల, మార్కాపురం, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో తీవ్ర వడగాలుల ప్రభావం ఉంటుందని ప్రకటించింది. తీవ్ర ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని విశాఖ వాతావరణ కేంద్రం ముఖ్య అధికారి జగన్నాథ్ తెలిపారు.200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా : ఇవాళ 18 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 20 జిల్లాల్లో 200 మండలాల్లో 44 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదు అయ్యాయి. ప్రజలు అప్రమత్తంగా ఉండి జాగ్రత్తలు తీసుకోవాలని విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది.రాష్ట్రంలో అత్యధికంగా పిడుగురాళ్లలో 48.1 డిగ్రీలు నమోదువేటపాలెం (బాపట్ల), నందివాడ (కృష్ణా) 47.6 డిగ్రీలు నమోదుఎన్టీఆర్ జిల్లా తొర్రగుడిపాడు, ప్రకాశం జిల్లా అద్దంకిలో 47.4 డిగ్రీలుఏలూరు జిల్లా అల్లిపల్లిలో 47.3 డిగ్రీలు నమోదునందనమారెళ్ల (మార్కాపురం)లో 46.6, కూనవరం (పోలవరం)లో 46.5 డిగ్రీలుకావలి (నెల్లూరు)లో 46.4, తెనాలి (గుంటూరు)లో 46 డిగ్రీలు నమోదునిన్న (బుధవారం) పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్లలో ఏకంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. అలానే 11 జిల్లాల్లో 45 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 18 జిల్లాల పరిధిలోని 204 మండలాల్లో 43 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు రికార్డు అయ్యాయి.వడదెబ్బతో ఇద్దరు మృతి: ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలో గీత కార్మికుడు దార్ల కృష్ణ (50) వడదెబ్బతో మృతి చెందాడు. అదే విధంగా కృష్ణా జిల్లాలోని వణుకూరుకు చెందిన రైతు కూనపరెడ్డి రామకృష్ణ (53) పొలంలో వడదెబ్బ తగిలి చనిపోయినట్లు రైతులు తెలిపారు.

**325 వడదెబ్బ అనుమానిత కేసులు**

ఎండల తీవ్రత రోజురోజుకీ పెరుగుతున్నందున అంతా అప్రమత్తం కావాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ సూచించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షలో మంత్రి మాట్లాడారు. వడదెబ్బ బాధితులకు వైద్య సేవలు అందించేందుకు ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాల నుంచి బోధనాసుపత్రుల వరకు అన్ని వైద్యశాలలూ సన్నద్ధం కావాలని ఆదేశించారు.అవేర్ ద్వారా రానున్న నాలుగైదు రోజుల్లో ఎండల తీవ్రతపై అంచనాకు వచ్చి జిల్లాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్చి 1 నుంచి మే 19 వరకు 325 వడదెబ్బ అనుమానిత కేసులు నమోదయ్యాయని ఆరోగ్య శాఖ కార్యదర్శి సౌరభ్‌గౌర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 1.44 కోట్ల ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచామని అన్నారు.

# ఎండ దెబ్బకు అట్టుడుకుతున్న తెలంగాణ

• 19 జిల్లాల్లో 46 డిగ్రీలకుపైగా టెంపరేచర్స్



**టి మీడియా, మే 21, హైదరాబాద్ బ్యూరో :** భానుడి సెగతో తెలంగాణ అట్టుడుకుతోంది. అధిక వేడితో కూడిన వడగాలులకు ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. బుధవారం రాష్ట్రంలో అత్యధికంగా నిర్మల్ జిల్లా దిలావర్‌పూర్‌లో 46.5, హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలంలో 46.4, కరీంనగర్ జిల్లా చొప్పదండిలో 46.4 డిగ్రీల రికార్డు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. 19 జిల్లాల్లో 46 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదవ్వడం కలవరపాటు పెడుతోంది. మొత్తం 33 జిల్లాల్లోనూ 40.5 డిగ్రీలకన్నా ఎక్కువగా ఉష్ణోగ్రతలు ఉన్నాయి. అత్యల్పంగా వనపర్తి జిల్లాలోని చిన్నంబావి గ్రామంలో 40.5 డిగ్రీలు ఉంది. అత్యవసర పనుల కోసం బయటకు వెళ్లిన వారు వడదెబ్బ బారిన పడుతున్నారు. బుధవారం ఒక్కరోజే ఇలా వడదెబ్బ బారిన పడి ఏకంగా 11 మంది మృతిచెందారు. వీరిలో రైతులు, ఉపాధి హామీ కూలీలే ఉండటం గమనార్హం.

**పలుచోట్ల పదేళ్ల రికార్డులు దాటేసి**

సూర్యుడి ఉగ్రరూపంతో పలుచోట్ల గత పదేళ్ల మే నెల రికార్డులు బద్దలు అయ్యాయి. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పదేళ్ల మే నెలలో అత్యధిక ఉష్ణోగ్రత రికార్డు 2019 మే 24, 29, 30 తేదీల్లో 46.3 డిగ్రీలుండగా బుధవారం దానిని అధిగమించి దిలావర్‌పూర్‌లో 46.5 డిగ్రీలు నమోదైంది. అలాగే హనుమకొండలో గత పదేళ్ల రికార్డు 2017 మే 22, 23 తేదీల్లో 45 డిగ్రీలుంటే తాజాగా 46.4 డిగ్రీలతో ఊహించని కొత్త రికార్డు నమోదైంది. కుమురం భీం ఆసిఫాబాద్, జనగామ జిల్లాల్లో తీవ్ర వడగాలులు, ఇతర జిల్లాల్లో వడగాలులు వీచినట్లు హైదరాబాద్? వాతావరణశాఖ తెలిపింది.సాధారణంకన్నా 6.5 డిగ్రీలకు మించి అదనంగా ఉష్ణోగ్రత నమోదైతే తీవ్ర వడగాలులు, 4.5 డిగ్రీలకు మించి అదనంగా ఉంటే వడగాలులు వీస్తున్నట్లు వాతావరణశాఖ చెబుతోంది. గురువారం నుంచి 25వ తేదీ వరకు రాష్ట్రంలో పలుచోట్ల వడగాలులు వీస్తాయని వాతావరణశాఖ హెచ్చరికలు జారీచేసింది. పగలు ఎండవేడి సమయంలో బయట తిరగద్దొని ప్రజలకు సూచించింది. అలాగే ఆంధ్రప్రదేశ్?లోని పల్నాడు(గుంటూరు) జిల్లా పిడుగురాళ్లలో అత్యధికంగా 47.6 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.

**మరింత ముందుకు నైరుతి రుతుపవనాలు**

ఎండల వేడి పెరిగినా నైరుతి రుతుపవనాల రాక ఆశాజనకంగా ఉందని వాతావరణశాఖ పేర్కొంది. రాబోయే 3, 4 రోజుల్లో తూర్పు, మధ్య బంగాళాఖాతంలోకి ఇవి వేగంగా ప్రవేశించే అవకాశాలున్నట్లు పేర్కొంది. మరోవైపు భూమికి 900 మీటర్ల ఎత్తులో ఉత్తర్‌ప్రదేశ్ నుంచి ఉత్తర తెలంగాణ వరకూ ఉపరితల ద్రోణి ఏర్పడినట్లు తెలిపింది. దీనికారణంగా తెలంగాణలో అక్కడక్కడ గురువారం ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశాలు సైతం ఉన్నట్లు వివరించింది.

**ఎండల ధాటికి విగతజీవులై**

ఎండల ధాటికి పెద్దపల్లి జిల్లా ధర్మారం మండలం నర్సింగాపురానికి చెందిన రైతు సామ లచ్చిరెడ్డి(58), కరీంనగర్ జిల్లా హుజూరాబాద్‌కు చెందిన దివ్యాంగుడు గాజర్ల సతీష్(45), సూర్యాపేట జిల్లా ఆత్మకూర్(ఎస్) మండలం ముక్కుడుదేవులపల్లికి చెందిన బోడ లింగరాజు(34), ఓదెల మండలం గుంపుల గ్రామానికి చెందిన ఉపాధిహామీ కూలీ శ్రీపతి లక్ష్మి(60), పెద్దపల్లి మండలం కొత్తపల్లికి చెందిన కనుకుంట్ల కనకయ్య(77) మృతిచెందారు.

**రైతులు, కూలిలే**

జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నేలపోగుల గ్రామానికి చెందిన పల్లాటి భిక్షపతి(65), ములుగులో మున్సిపాలిటీ కార్మికుడిగా పనిచేస్తున్న బోడ సాంబయ్య(43), మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అర్పనపల్లికి చెందిన ఉపాధిహామీ కూలీ నేరెళ్ల సోమయ్య(75), రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం వట్టిమల్ల గొల్లపల్లికి చెందిన రైతు లచ్చవ్వ(58), వేములవాడ మండలం ఆరెపల్లికి చెందిన రాజిరెడ్డి(60), ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం దేవాపూర్ గ్రామానికి చెందిన వ్యవసాయ కూలీ నాయిని పొచ్చన్న(30)లు ప్రాణాలు కోల్పోయారు.

## జూన్ 2న కొత్త పింఛన్ల పంపిణీకి ప్రభుత్వం సిద్ధం

(మొదటిపేజీ తరువాయి..)

చూస్తున్నారు. ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఈసారి ప్రత్యేక చర్యలు చేపట్టింది.

**బడ్జెట్‌లో రెండు లక్షల కొత్త పింఛన్లకు ఆమోదం**

మార్చిలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్‌లో ప్రభుత్వం రెండు లక్షల కొత్త పింఛన్ల మంజూరుకు ఆమోదం తెలిపింది. ఈ పింఛన్లను జూన్ 2న అధికారికంగా పంపిణీ చేయాలని నిర్ణయం తీసుకుంది. ఇందుకు సంబంధించి గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేసింది. జిల్లాల వారీగా అర్హుల వివరాలను సేకరించి, ఖచ్చితమైన జాబితాలను రూపొందించి పంపాలని కలెక్టర్లకు సూచనలు చేసింది.

**సాంకేతికతతో పారదర్శకతకు ప్రాధాన్యం :** పింఛన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకత పెంచేందుకు తెలంగాణ ప్రభుత్వం ఆధునిక సాంకేతికతను వినియోగిస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా పింఛను దారుల వివరాలను ఫేషియల్ రికగ్నిషన్ యాప్‌లో నమోదు చేస్తున్నారు. ఈ ప్రక్రియ ద్వారా మరణించిన వారు, ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు, జీవించి ఉన్న వారి లైవ్‌నెస్ అథెంటికేషన్ వివరాలను పరిశీలిస్తున్నారు. దీంతో అనర్హులను తొలగించి నిజమైన లబ్ధిదారులకు పింఛన్లు అందించే అవకాశం ఉంటుంది.

**గ్రామ సభల ద్వారా తుది జాబితాలు :** సాంకేతిక ప్రక్రియ పూర్తయిన తర్వాత గ్రామాలు, వార్డుల్లో ప్రత్యేక సభలు నిర్వహించనున్నారు. ఈ సమావేశాల్లో మృతుల వివరాలు ప్రజల ముందుంచి, వారిని జాబితా నుంచి తొలగించేలా తీర్మానాలు చేస్తారు. ఈ విధానం ద్వారా స్థానిక స్థాయిలో కూడా పారదర్శకతకు అవకాశం కల్పించనున్నారు. నెలాఖరులోపు ఈ ప్రక్రియ పూర్తి చేసే అవకాశముందని అధికారులు భావిస్తున్నారు.

**దివ్యాంగులకు తొలి ప్రాధాన్యం :** కొత్త పింఛన్ల మంజూరులో తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్య క్రమాన్ని నిర్ణయించింది. ముందుగా దివ్యాంగులకు అవకాశం కల్పించాలని సూచించింది. అనంతరం వృద్ధులు, వితంతువులను పరిగణనలోకి తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేసింది. అత్యవసర అవసరం ఉన్న వర్గాలకు ముందుగా సహాయం అందించడమే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా కనిపిస్తోంది. కొత్త పింఛన్ల పంపిణీతో ఎన్నో కుటుంబాలకు ఆర్థిక భరోసా లభించనుంది. దీర్ఘకాలంగా ఎదురు చూస్తున్న అర్హులకు ఇది ఊరట కలిగించే నిర్ణయంగా మారే అవకాశంగా ఉంది.